గాంధీ జీవితం అందరికీ ఆదర్శం

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 30 : జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయ భవనంలో మంగళవారం గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ అహింస మార్గాన్ని ఎంచుకొని శాంతి, సమాధానంతో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిన మహనీయుడు గాంధీ అన్నారు. అదేవిధంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణగాంధీ స్మారక నిధి, వాసవ్య రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగస్తులు శ్రీధర్, సుధాకర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, ప్రభాకర్, సాయిరెడ్డి, సుదర్శన్‌గౌడ్, విష్ణుమూర్తి, బాలస్వామి, కృష్ణయ్య, నరేందర్, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, హెచ్‌ఎం శ్రీలత పాల్గొన్నారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, జనవరి 30 : మండలంలోని పాలెం, మంగనూర్ తదితర గ్రామాల్లో మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అహింసావాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని గాంధీ నిరూపించారన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు లావణ్య, రంగమ్మ, పంచాయతీ కార్యదర్శులు బీరయ్య, సువర్ణ, ఉపసర్పంచులు రాములు, రామకృష్ణ, వాసవీక్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, డాక్టర్ గోపాల్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జనవరి 30 : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం తాసీల్దార్ కార్యాలయంలో మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అలాగే గ్రామ పంచాయతీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

తెలకపల్లిలో..

తెలకపల్లి, జనవరి 30 : మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్‌లో గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివప్రసాద్, డైరెక్టర్ సువర్ణ, ఉపాధ్యాయులు రమేశ్‌గౌడ్, రామస్వామి పాల్గొన్నారు.

అచ్చంపేటలో గాంధీకి నివాళులర్పించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటలో..

అచ్చంపేట/అచ్చంపేటటౌన్, జనవరి 30 : అచ్చంపేట పట్టణంలోని పాతబజార్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సేవలను కొనియాడారు. అదేవిధంగా క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మన్నుపటేల్, గౌరిశంకర్, కాంగ్రెస్ నాయకులు రాము, రఘురాం, అచ్చంపేట డివిజన్ క్లాస్‌మేట్ క్లబ్ అధ్యక్షులు పెద్ది మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేశ్, సభ్యులు సాయిప్రసాద్, రమేశ్, వినోద్‌కుమార్, పెద్ది భరత్‌కుమార్, పరమేశ్, పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జనవరి 30 : మహాత్మాగాంధీ 76వ వర్ధంతి కొల్లాపూర్ పట్టణంలో వేర్పేరు చోట్ల మంగళవారం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు ఆధ్వర్యంలో పట్టణంలో శ్రీవాణి విద్యాలయంలో మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్థిక సాయంతో మహిళలు, చిన్నారులకు పండ్లు, స్వీట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని గాంధీ స్మారకోన్నత పాఠశాలలో మహాత్ముడి చిత్రపటానికి హెచ్‌ఎం శోభారాణి పూలమాలవేసి ఉపాధ్యాయులతో కలిసి నివాళులర్పించారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 30 : మండలంలోని వెన్నచర్ల తదితర గ్రామాల్లో మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి మండలంలో..

పెంట్లవెల్లి, జనవరి 30 : మండలంలోని జటప్రోల్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ ఎస్‌కే ఖాజా ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 76వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి, జనవరి 30 : ప్రపంచానికి శాంతి మార్గాన్ని పరిచయం చేసిన మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడుద్దామని వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి లయన్స్‌క్లబ్, జిల్లా ఆర్య వైశ్య మహాసభ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతిని నివాళుర్పించారు. బస్టాండ్, గాంధీనగర్‌లో గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ, రమేశ్, శ్రీధర్, హరికృష్ణ, మనోహర్, అశోక్, కిషన్, కృష్ణయ్య, శంకర్ పాల్గొన్నారు.

సత్యం,అహింస మహాత్ముడి ఆయుధాలు..

వెల్దండ, జనవరి 30: సత్యం, అహింస మార్గాలే జాతిపిత మహాత్మా గాంధీ ఆయుధాలు అని వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ అన్నారు. వెల్దండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు.

పెంట్లవెల్లి మండలంలో..

పెంట్లవెల్లి, జనవరి 30 : మండలంలోని జటప్రోల్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ ఎస్‌కే ఖాజా ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 76వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చారకొండ మండలంలో..

చారకొండ, జనవరి 30 : జాతిపిత వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని జూపల్లిలో గాంధీ యువజన సంఘం, చారకొండలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఊర్కొండ మండలంలో..

ఊర్కొండ, జనవరి30: మహాత్మాగాంధీ వర్ధంతిని మండల కేంద్రలోని ప్రధాన కూడలిలో వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.

జిల్లా కేంద్రంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

జటప్రోల్‌లో నివాళులర్పిస్తున్న సర్పంచ్ ఖాజా



కల్వకుర్తిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

కేసీఆర్ హయాంలోనే ప్రగతి పరుగులు

వనపట్లలోరై తువేదికను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి

నాగర్‌కర్నూల్, జనవరి 30 : మండలంలోని వనపట్లలో రైతువేదిక, వైకుంఠధామాన్ని మంగళవారం జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వం ముందు చూపుతో గ్రామాల్లో రైతువేదికలు, వైకుంఠధామాలను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యాలను కల్పించిందన్నారు. అనంతరం సర్పంచ్ రజిత ఆధ్వర్యంలో వార్డు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింహారెడ్డి, జెడ్పీటీసీ శ్రీశైలం, ఎంపీటీసీ అల్వాల్‌రెడ్డి, సర్పంచ్ రజిత తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

పెద్దముద్దునూర్‌లోఅభి వృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, జనవరి 30 : అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దముద్దునూర్‌లో మంగళవారం రైతువేదిక, శ్మశానవాటిక, గోపాలకృష్ణ యాదవ సంఘం భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చందుబట్లలో కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రటరీ తిరుపతిగౌడ్ తల్లి అలివేలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా, ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, ఎంపీటీసీ కృష్ణయ్య, నాయకులు రమణారావు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

అమరులకుని వాళులర్పిస్తున్నఅధి కారులు

నాగర్‌కర్నూల్, జనవరి 30 : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు మరువలేనివని అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మంగళవారం షహీద్ దివస్ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నాగర్‌కర్నూల్ ఐడీవోసీ కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాల్‌లో జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాటి అమరుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛాయుత దేశంలో జీవిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీ తారామారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు జాకీర్‌అలీ, కార్తీక్‌కుమార్, అధికారులు నర్సింగరావు, సీతారాం, పత్యానాయక్, శ్రీనివాస్‌బాబు ఉన్నారు.

కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

- కల్వకుర్తిఎ మ్మెల్యేక శిరెడ్డి నారాయణరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, జనవరి 30 : విద్యార్థులు పాఠ్యాంశాలను కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల దశ చాలా క్లిష్టమైనదని, ఇక్కడే విద్యార్థులు మంచి మార్గాలను ఎంచుకొని ముందుకు సాగాల్సి ఉంటుందని చెప్పారు. అంతకు ముందు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల, విద్యార్థుల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న అధ్యాపకులను ఎమ్మెల్యే సన్మానించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డితోపాటు అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నేడు రైతుల సమావేశం

కొల్లాపూర్, జనవరి 30 : పాలెం వ్యవసాయ పరిశోధన స్థానం ఆడిటోరియంలో బుధవారం ఉదయం 10గంటలకు వేరుశనగ రైతులు, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు కొల్లాపూర్ మండల వ్యవసాయాధికారి నాగరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, భారతదేశ నూనె గింజల ఎగుమతిని ప్రోత్సహించే మండలి అధికారులు ముంబై నుంచి హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. మన ప్రాంతంలో పండిన వేరుశనగ పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేసి రైతులకు అధిక ధర కల్పించే అంశాలపై చర్చించడం, ఎగుమతి చేసే పంట నాణ్యతా ప్రమాణాల గురించి రైతులకు వివరించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. అదేవిధంగా వేరుశనగ పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన, చర్చా కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కల్వకుర్తి, జనవరి 30 : గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిల్లులు పెండింగ్‌లో పడటంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆర్థికసాయం అందజేత

వెల్దండ జనవరి 30: మండల కేంద్రానికి చెందిన గంగపోగు ఎల్లమ్మ సోమవారం మృతిచెందగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత మాజీ మిషన్‌భగిరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఉప్పల ట్రస్ట్ ద్వారా అండగా నిలిచారు. స్థానిక నాయకుల ద్వారా మంగళవారం రూ.3వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా బీఆర్ఎస్ నాయకుడు పిల్లి దేవేందర్ 560 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్, వార్డు సభ్యులు రాము, నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీను, బాలకృష్ణ పరామర్శించారు.

సీసీ కెమెరాలతో సరైన భద్రత

సీసీకెమె రాలనుప్రారంభిస్తున్న గోళిశ్రీని వాస్‌రెడ్డి

వెల్దండ, జనవరి 30 : సీసీ కెమెరాలు అమర్చడంతో గ్రామాల్లో సరైన భద్రత ఉంటుందని రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపూర్ గ్రామంలో రూ.1.30 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం వెల్దండ సీఐ సోమ నర్సయ్యతో కలిసి ప్రారంభించారు.కార్యక్రమంలో సర్పంచ్ అంజినాయక్, నాయకులు శ్రీనునాయక్, తారాసింగ్, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్ ఉన్నారు.

పెద్దాపూర్‌లో ఇసుక డంప్ సీజ్

ఉప్పునుంతల, జనవరి 30 : మండలంలోని పెద్దాపూర్‌లో అనుమతి లేకుండా అక్రమంగా డంప్ చేసిన 30ట్రాక్టర్ల ఇసుకను మంగళవారం సీజ్ చేసినట్లు ఆర్ఐ సుజాత తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్‌రావుకు చెందిన 25 ట్రాక్టర్ల ఇసుక, శ్రీరాములుకు చెందిన ఐదు ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్లు తెలిపారు.

గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగులపల్లి తండాలో గ్రామ పంచాయతీభ వనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కోడేరు, జనవరి 30 : గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని నాగులపల్లితండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని సూచించారు. అంతకు ముందు తండావాసులు తండాకు బస్సు సౌకర్యం కల్పించాలని, వాగుపై వంతెన నిర్మించాలని మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఝాన్సీ, మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌యాదవ్, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, శాంతయ్య, కిరణ్‌కుమార్, రవినాయక్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

కొల్లాపూర్, జనవరి 30 : టీఎన్జీవో కొల్లాపూర్ యూనిట్ టేబుల్ కాలెండర్‌ను మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

తాడూరు : ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య శాఖఅధి కారులు

తాడూరు, జనవరి 30 : కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని రాష్ట్ర హెచ్‌డబ్ల్యూసీ నోడల్ అధికారి రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కుష్టువ్యాధి నిర్మూలనలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు, డాక్టర్ సంతోష్ అభిరాం, డీపీఎంవో కృష్ణయ్య, సూపర్‌వైజర్ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, దాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ..

పెంట్లవెల్లి, జనవరి 30 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీవీరావు, రంగినేని శ్రీధర్, శ్రీనివాసులు, రామకృష్ణ, సీఆర్పీ రాజేందర్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

అప్రమత్తత అవసరం..

వెల్దండ, జనవరి 30 : కుష్టు వ్యాధి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కల్వకుర్తి డివిజన్ పారా మెడికల్ డిప్యూటీ అధికారి వెంకటయ్య అన్నారు. వెల్దండలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కుష్టువ్యాది నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ భూపతిరెడ్డి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు,హెల్త్ సిబ్బంది, ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ స్వరూప, హెల్త్ సూపర్‌వైజర్ మనోజ్ ఉన్నారు.

పల్లె దవాఖాన, రైతువేదికను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఊర్కొండ, జనవరి 30 : మండలంలో ఊర్కొండపేటలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ.16 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన, రాచాలపల్లిలో రైతువేదికను, అలాగే మండల కేంద్రలో నూతనంగా నిర్మించిన హైమాస్ట్ లైట్లను జడ్చర ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. అధికారులు పథకాలను ప్రజలకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ ఎన్నిక

ఊర్కొండ, జనవరి 30 : ఊర్కొండపేట పబ్బతి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనిరుధ్ సమక్షంలో మంగళవారం ఎనుకున్నారు. సభ్యులుగా చింతల మనోహర్ రెడ్డి, నర్సిరెడ్డి, రమేశ్ నాయక్ , అంజయ్యగౌడ్, సువర్ణ, అశోక్, గోపాల్, వెంకటయ్య, లక్ష్మమ్మ, అలివేల, సంగప్ప గౌడ్, చంద్రయ్య, మల్లేశ్, దత్తాత్రేయ శర్మలను ఎన్నుకున్నారు. వీరికి నియాయక పత్రాలను ఎమ్మెల్యేను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు.

నేడు సర్వసభ్య సమావేశం

ఉప్పునుంతల, జనవరి 30 : ఈనెల 31న ఉదయం 10:30 గంటలకు మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఎంపీపీ అరుణ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్‌రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరువుతున్నారని మండల ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

2న మండల సర్వసభ్య సమావేశం

అచ్చంపేట రూరల్, జనవరి 30 : అచ్చంపేట మండల సర్వసభ్య సమావేశాన్ని ఫిబ్రవరి 2వ తేదీన మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు నివేదికలతో హాజరుకావాలని పేర్కొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకుఅవ గాహనకల్పి స్తున్నరె డ్‌క్రాస్ సభ్యులు

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 30 : పట్టణంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు మంగళవారం సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్‌పై రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సెక్రెటరీ రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో విద్యార్థులకు ప్రథమ చికిత్స, సీపీఆర్‌పై అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు కుమార్, రాజ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

పెద్దకొత్తపల్లి, జనవరి 30 : స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో కృష్ణయ్య సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సీరీల్లో మొక్కలు ఎండిపోకుండా చూడాలన్నారు. వార్డుల్లో పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యం నిర్లక్ష్యం వహిస్తే కార్యదర్శులపై చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఎంపీఈవో లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

కొల్లాపూర్, జనవరి 30 : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ప్రిన్సిపాల్ నరేందర్‌గౌడ్ నేతృత్వంలో జరిగిన వార్షికోత్సవం కార్యక్రమంలో విద్యార్థినుల సాంస్కృతి కార్యక్రమాలు సభీకులను ఎంతగానో అలరింపచేసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినులు రాబోయే పరీక్షలను దృష్టిలో పెట్టుకొని శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వినయ్‌కుమార్, శ్రీనివాసరావు, దశరథరాము, కురుమూర్తి, రాగమయి, మయూరి, కురుమయ్య, స్వర్ణలత, శివలీల, కృపమ్మతో పాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.